# అన్నివర్గాలకు ప్రాధాన్యం




కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్‌పై వైభవంగా దసరా వేడుకలు
- హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు
- భారీగా తరలివచ్చిన జనం



బోటింగ్ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, అక్టోబర్ 24 : అత్యంత సుందరంగా నిర్మించిన ట్యాంక్‌బండ్ వద్ద దసరా ముగింపు వేడుకలు నిర్వహించుకోవడం గొప్ప విషయమని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన దసరా ముగింపు వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా దసరా ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి చెరువును పరిశీలించారు. సస్పెన్షన్ బ్రిడ్జి ద్వారా ఐలాండ్‌కు చేరుకొని జమ్మిచెట్టును నాటారు. ఆర్యసమాజ్ మందిరం వద్ద మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధ్వజధారి కండేకుమార్‌కు పూలమాల వేసి ఊరేగింపు ప్రారంభించారు. రాంమందిర్ చౌరస్తా, గడియారం చౌరస్తా మీదుగా ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఐలాండ్‌లో నాటిన జమ్మిచెట్టు వద్దకు ర్యాలీ కొనసాగింది. అక్కడ టపాకులు కాలి ఉత్సవాలను మరింత శోభయామానం చేశారు. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై కళాకారులను భక్తీ సంగీత నృత్యా విభావరి ఎంతో ఆకట్టుకున్నది. పట్టణవాసులు పెద్దఎత్తున ట్యాంక్‌బండ్ వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో మునుపెన్నడూ లేనివిధంగా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా చేపట్టినట్లు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకొంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో కులమత బేధాలు లేకుండా ప్రజలంతా శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఒరవడి కొనసాగుతుందన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని క్రిష్టియన్‌పల్లి సమీపంలో ఉన్న గౌతమబుద్ధ విహార్‌లో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాలకు మంత్రి అతిథిగా హాజరయ్యారు. అనంతరం గౌతమబుద్ధ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డా.మురళీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రకాశ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కండెకుమార్, రాములు, రాజేశ్వర్, కేఎస్ రవికుమార్, లక్ష్మణ్, శివరాజ్, ప్రమోద్‌కుమార్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారి ఆశీస్సులు ఉండాలి..**

మహబూబ్‌నగర్‌అర్బన్, అక్టోబర్ 24 : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విజయదశమిని పురస్కరించుకొని అమ్మవారి చిత్రపటానికి పూజలు చేశారు.

**బీఆర్ఎస్ చేరికలు..**

మహబూబ్‌నగర్ 45వ వార్డు టీడీ గుట్ట, పాతతోటకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పవన్ కుమార్, ప్రవీణ్, నరేశ్, మణికంఠ, చెన్నకేశవులు, నాగరాజు, శ్రీధర్, బాలకృష్ణయాదవ్, బాలామణి, లక్ష్మమ్మ, సాకలి లక్ష్మమ్మ, పూసల లక్ష్మమ్మ, సుశీలతోపాటు 100మందికి పైగా నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో గులాబీ గూటికి చేరారు. అనంతరం మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య ఫిబ్రవరి 16వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మల్లయ్య భార్య శాంతమ్మకు మంత్రి రూ.2లక్షల జీవితబీమా చెక్కును అందించారు. మహబూబ్‌నగర్ మండలం లాల్యానాయక్‌తండాకు చెందిన సంజు రచించిన 'పాలమూరు ప్రగతి ప్రదాత' పాటను మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేశ్, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, నాయకులు రాజేశ్వర్, సుదీప్‌రెడ్డి, రామకృష్ణ, పరమేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపునకు కృషిచేయాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- గులాబీ తీర్థం పుచ్చుకున్న 200 మంది తండావాసులు



కొత్తకోటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 24 : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని నక్కలబండతండా వాసులు దాదాపు 200 మంది సోమవారం ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, తండాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయన్నారు. ప్రతి గుంటకూ సాగునీరందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను చేపట్టారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తండాలకు బీటీ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో మహిళలకు సౌభాగ్యలక్ష్మి, రూ.400కే సిలిండర్ ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు. అనంతరం మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు నారాయణగౌడ్, సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, రాముురాథోడ్, ప్రేమ్‌కుమార్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.


***ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి..***

కొత్తకోట/మదనాపురం, అక్టోబర్ 24 : బీఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని ఎమ్మెల్యే ఆల కోరారు. విజయదశమిని పుర్కరించుకొని సోమవారం కొత్తకోట, మదనాపురం మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ మ్యానిఫెస్టో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి.. కారు గుర్తుకు ఓటేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, నాయకులు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, విశ్వేశ్వర్, ప్రశాంత్, యాదగిరి, చాంద్‌పాషా, వెంకట్‌నారాయణ, నాగన్న యాదవ్, బాలకృష్ణ, రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

జడ్చర్ల టౌన్, అక్టోబర్ 24 : సీఎం కేసీర్ హయాంలో రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. నవాబ్‌పేట మండలంలోని లోకిరేవుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్, సాయిలు, కుమార్, వీరేష్‌తోపాటు 10మంది కార్యకర్తలు, బీజేపీ పార్టీ నాయకుడు కె.రవికుమార్ ఆధ్వర్యంలో పలువురు యువకులు మంగళవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కంవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అనేక సంక్షేమ ఫలాలను అందించిందన్నారు. ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి పార్టీ గెలుపునకు కృషి చేయాలని క్యాకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వి.చంద్రయ్య, సురేందర్‌గౌడ్, రామంజనేయులు, బాలరాజు, రాజు, మాజీ సర్పంచ్ వెంకటేశ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రుద్రసముద్రం గ్రామ యువకులు

మక్తల్ టౌన్, అక్టోబర్ 24 : బీఆర్ఎస్ విజయానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మక్తల్ మండలం రుద్రసముద్రంలో పలువురు యువకులు సోమవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొట్లాడి తెలంగాణ సాధించిన సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. పదేండ్ల కాలంలోనే దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శంగా నిలిపారన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి తెలిపి కారు గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. మక్తల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్‌కు విజయం అందించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని, మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, హుస్సేన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

- మారిన నారాయణపేట దశ దిశ
- పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

కోయిలకొండ, అక్టోబర్ 24 : బీఆర్ఎస్ సర్కారు హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని దామరగిద్ద, ధన్వాడ, కోయిలకొండ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం, మంగళవారం మండలంలోని శేరివెంకటాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నారాయణపేటను అన్ని రంగాల్లో డెవలప్ చేసి.. దశ దిశ మార్చామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజల మనిషిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశానని వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ పథకాలు ప్రతి ఇంటికీ అందాయన్నారు. నియోజకవర్గ ప్రజలు చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి కోయిలకొండ మండలంలోని గార్లపహాడ్, అంకిళ్ల నుంచి 120, దామర్గిద్ద మండలం ముస్తాపేట, ఉడుములగిద్ద నుంచి 200, ధన్వాడ మండలం కొండాపూర్ నుంచి 90 మంది యువకులు, మహిళలు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శేరివెంకటాపూర్‌లో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు జమ్మి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గార్లపాడ్ ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, రవి, సురేందర్‌రెడ్డి తోపాటు దామర్‌గిద్ద, ధన్వాడ మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గార్లపహాడ్ నాయకులు